క్లుప్తంగా

కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు

సిరిసిల్లటౌన్: ప్రభుత్వం వీఆర్‌ఏలకు పేస్కేల్ ఇవ్వడంపై జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం సంబరాలు జరిపారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం జరిపి అభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తరతరాలుగా శ్రమదోపిడికి గురవుతున్న వీఆర్‌ఏలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తూ ఉద్యోగ భద్రత ఇవ్వడంతో 20,555 కుటుంబాల్లో వెలుగులు నిండాయన్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. వీఆర్‌ఏ సంఘం జిల్లా చైర్మన్ పైస్ల చందు, ప్రధాన కార్యదర్శి మల్లారం అర్జున్, జేఏసీ నాయకులు రాధాశంకర్, ప్రవీణ్, భాను, నరసింహులు, తిరుపతి, రాజేందర్, అబ్బాస్, రామకృష్ణ, దేవరాజు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రసమయి

ఇల్లంతకుంట: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో కవర్ షెడ్ నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని, రాష్ట్రం ఏర్పాటుతో సీఎం కేసీఆర్ నేతృత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి లక్షలాది ఎకరాల బీడు భూముల సాగుకు నీరందిస్తున్నారన్నారు. రైతుబంధు, రైతు బీమా పథకాలు ప్రవేశపెట్టరన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన రైతుల నుంచి ధాన్యం సేకరించి అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్దం వేణు, ఎంపీపీ వెంకటరమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ సంజీవ్, సెస్ డైరెక్టర్ రవిందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహరెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్యయాదవ్ తదితరులు ఉన్నారు.

అధిక ఫీజులపై ఫిర్యాదు



డీఐఈవోకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

సిరిసిల్లటౌన్: ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో అధిక ఫీజుల వసూళ్లపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేశ్ కోరారు. ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ కాలేజీ యాజమాన్యం ఇంటర్మీడియెట్ బోర్డు నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపించారు. అధిక ఫీజుల వసూలుకు పాల్పడుతున్న కాలేజీ యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి చింతల మోహన్‌కు ఫిర్యాదు చేశారు. నాయకులు పాల్గొన్నారు.

ఊరంతా కంపు

వేములవాడఅర్బన్: మిడ్ మానేరు ముంపులో సర్వం కోల్పోయిన నిర్వాసితుల కాలనీల్లో సమస్యలు వెంటాడుతున్నాయి. నిర్వాసిత గ్రామాల్లో ఒకటైన శాభాష్‌పల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి ప్రధానంగా మురుగు నీటి కాల్వల సమస్య గ్రామస్తులను పట్టిపీడిస్తోంది. ఈ గ్రామం చుట్టూ ఏర్పాటైన రియల్ వెంచర్ల వల్ల ఈ సమస్య మరింత జఠిలమైంది. గ్రామంలోని మురుగు నీరు వెళ్లేందుకు దారిలేక డ్రెయినేజీల్లోనే ఆగిపోవడంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. డ్రెయినేజీలోనే ఆగిన మురుగు నీటి కంపుతో భరించలేని గ్రామస్తులు, పంచాయతీ పాలకవర్గం అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. అలాగే ఆలయాలు అసంపూర్తి నిర్మాణం, నిర్వాసితులకు అందించాల్సిన పూర్తి పరిహారం కోసం ఇంకా ఎదురుచూపులు తప్పడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు పట్టించుకుని నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి పూర్తిస్థాయిలో ఇళ్ల పరిహారం, ఇళ్ల స్థలాల పట్టాలు, ప్యాకేజీ అందించాలని కోరుతున్నారు.

- డ్రెయినేజీలోనే నిలిచిన మురుగు
- శాశ్వత పరిష్కారానికి చొరవ చూపని అధికారులు
- మధ్యలో నిలిచిన దేవాలయాల నిర్మాణాలు
- పరిహారం కోసం తప్పని ఎదురుచూపు
- ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేని యువత
- నిర్వాసితుల కాలనీని వెంటాడుతున్న సమస్యలు



శాభాష్‌పల్లిలో డ్రెయినేజీలో అగిన మురుగు

విలేజ్ ప్రొఫైల్

ఓటరు	620
జనాభా	1200
గృహాల సంఖ్య	112

ఇవీ సమస్యలు..

- గ్రామంలో డ్రెయినేజీలు కట్టినా మురుగు నీరు వెళ్లేందుకు సమస్య ఎదురవుతోంది. గ్రామం చుట్టూ రియల్ ఎస్టేట్ వెంచర్లు ఏర్పాటు కావడంతో, డ్రెయినేజీ నీరు వెంచర్ల మధ్య నుంచి వెళ్లేందుకు యజమానులు అనుమతించడం లేదు. దీంతో డ్రెయినేజీ నీరు ఎటు వెళ్లకుండా ఆగిపోతోంది. దీంతో గ్రామం మురుగు కంపు కొడుతోంది. విపరీతంగా దోమలు వృద్ధి చెందుతున్నాయి. వీటి వల్ల గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారు. మురుగు నీరు వెళ్లేందుకు శాశ్వత పరిష్కార మార్గం చూపించాలి. వీటి శాశ్వత పరిష్కారానికి ఇటు అధికారులు తక్షణ చర్యలు తీసుకోకుంటే, వర్షాకాలంలో గ్రామస్తులను అనారోగ్య సమస్యలు చుట్టుముట్టే ప్రమాదముందని అంటున్నారు.
- 14 ఇళ్లకు నష్టపరిహారం అందించాలి
- 45 మందికి ఇళ్ల స్థలాల పట్టాలను అందించాలి
- 60 మందికి ప్యాకేజీని అందించాలి
- శ్మశానవాటికకు దారి చూపించాలి
- శ్మశానవాటిక నిర్మించినా ఇప్పటికీ బిల్లు రూ.7 లక్షలు రాలేదు
- పాత గ్రామంలో ముస్లిం పురాతన దర్గాకు నష్టపరిహారం అందించి కాలనీలో ముస్లింలకు దర్గాను ఏర్పాటు చేయాలి.
- కాలనీ చుట్టూ హద్దులు ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వ పాఠశాలలో ఉన్న బీడీ కార్మిక సంక్షేమ ఆసుపత్రిని ఖాళీ చేయించి చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేయాలి.

చేయాల్సిన పనులు

- గ్రామంలో రెండు హనుమాన్ ఆలయాల నిర్మాణాలు నిధులు లేక అర్ధాంతరంగా ఆగాయి. వచ్చిన రూ.10 లక్షల నష్టపరిహారంతో ఆలయాల నిర్మాణం చేపట్టారు. నిధులు సరిపోగా అసంపూర్తిగా నిర్మించారు. అదనంగా రూ.30 లక్షలు మంజూరు చేస్తే ఆలయ నిర్మాణం పూర్తవుతుంది.
- కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయాలి
- గ్రామంలో ఎల్లమ్మ ఆలయం నిర్మించాలి
- అంగన్‌వాడీ సెంటర్ ఏర్పాటు చేయాలి.
- ఈ ప్రాంతంలో నిర్వాసిత యువతకు పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి.

ఆలయాల నిర్మాణం పూర్తి చేయాలి



గ్రామంలో రెండు హనుమాన్ ఆలయాల నిర్మాణాలు ప్రారంభించి నిధులు సరిపోక పనులు మధ్యలోనే ఆపేశారు. నిధులు మంజూరు చేసి ఈ ఆలయాల నిర్మాణాలు పూర్తి చేయాలి.

– మల్లేశం, శాభాష్‌పల్లి

ఇళ్ల మధ్య మురుగు నీరు



గ్రామం చుట్టూ వెంచర్లు ఉన్నాయి. కాలనీ ఏర్పాటు చేసేటప్పుడు మురుగు నీటి కాలువలు నిర్మించి వదిలేశారు. మురుగు నీరు ఎక్కడికి వెళ్లేందుకు వీలు లేక, ఇళ్ల మధ్యలో అగుతోంది. సమస్యను పరిష్కరించాలి.

– జలంధర్, శాభాష్‌పల్లి

కమ్యూనిటీ భవనం పూర్తిచేయాలి



గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించారు. కాని భవనంలో ఇంకా పనులు పూర్తి చేయాల్సి ఉంది. అలాగే అన్ని కుల సంఘాలకు స్థలాలు కేటాయించి, భవన నిర్మాణాలు చేపట్టాలి.

– స్వామి, శాభాష్‌పల్లి

అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం



శాభాష్‌పల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి హద్దులు ఏర్పాటు చేయాలని, కాలనీకి చుట్టూ రియల్ వెంచర్లు ఉండటంతో మురుగు నీరు ఎటు వెళ్లేందుకు వీలులేకుండా పోయింది. వీటి మధ్య నుంచి డ్రెయినేజీ నిర్మించడం వల్ల సమస్య తీరుతుందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. అయినా ఇప్పటికీ అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదు.

– పందుగ ప్రదీప్, సర్పంచ్, శాభాష్‌పల్లి

కొనసాగుతున్న నిరసనలు



వీర్నపల్లిలో కళ్లకు గంతలతో నిరసన



రుద్రంగిలో ఆది శ్రీనివాస్ సంఘీభావం

వేములవాడ/ముస్తాబాద్/వీర్నపల్లి/రుద్రంగి: గ్రామ పంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మె సోమవారం 19వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్మికులు కళ్లకు గంతలతో నిరసన చేపట్టారు. అనంతరం కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, ఇప్పటికైనా తమ డిమాండ్లను నెరవేర్చాలని కార్మికులు కోరుకున్నారు. రుద్రంగి, చందుర్తి మండలాల జీపీ కార్మికులు రుద్రంగి మండల కేంద్రంలో బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, ముస్తాబాద్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కనమెని చక్రధర్‌రెడ్డి, వేములవాడలో సీపీఐ నాయకులు కడారి రాములు సంఘీభావం తెలిపి మాట్లాడారు. జీపీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సయ్య, బీజేపీ పట్టణాధ్యక్షుడు మహేందర్, సింగిల్‌విండో డైరెక్టర్ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

నా భర్త సంతకం ఫోర్జరీ చేశారు

- తండ్రి పేరిట భూమిని కూతుళ్లకు రిజిస్ట్రేషన్
- మండల రెవెన్యూ అధికారుల తీరు



తహసీల్దార్‌ను నిలదీస్తున్న బాధితులు

కోనరావుపేట: ఒకరినుంచి మరొకరికి భూమిని రిజిస్ట్రేషన్ చేయాలంటే సవాలక్ష నిబంధనలతో కార్యాలయం చుట్టూ తిప్పుకునే అధికారులు.. వ్యక్తి లేకున్నా అతని పేరిట ఉన్న భూమిని వేరేవాళ్లకు పట్టా చేశారు. మండల రెవెన్యూ అధికారులు. బాధితుల తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొలనూర్ గ్రామానికి చెందిన ఎండీ.ఖరీంకు వారసత్వంగా వచ్చిన మూడెకరాల భూమిని తన కుమారులు హుస్సేన్, రహీం, మజీద్‌కు చెరో ఎకరం భూమిని పట్టాచేశారు. వీరిలో హుస్సేన్‌కు కుమారుడు అహ్మద్‌పాషా, ఇద్దరు కూతుళ్లు ఆస్మా, రేష్మా ఉన్నారు. హుస్సేన్ మృతిచెందగా తన పేరిట భూమిని భార్య రహిమా పేరిట మార్చారు. రహిమా కుమారుడు అహ్మద్ పాషా గల్ఫ్‌కు వెళ్లడంతో అహ్మద్‌పాషాకు చెందాల్సిన వారసత్వ భూమిని అతని సంతకాన్ని ఫోర్జరీ చేసి ఆస్మాకు 0.19 గుంటలు, రేష్మాకు 0.19 గుంటలు పట్టాచేశారు. విషయం తెలుసుకున్న అహ్మద్ పాషా భార్య యాస్మిన్ తన ఇద్దరు కుమారులు, కూతురితో తహసీల్ కార్యాలయానికి చేరుకొని తహసీల్దార్ రవికాంత్‌ను ప్రశ్నించింది. తన సంతకం లేకున్నా, తన భర్త సంతకాన్ని ఫోర్జరీ చేశారని, తమ భూమిని తమకే పట్టా చేయాలని కోరింది. తహసీల్దార్‌ను వివరణ కోరగా రహిమా సేల్‌డీడ్ ద్వారా కూతుళ్లకు భూమి పట్టా చేసిందని, ఏమైనా అభ్యంతరముంటే కోర్టుకు వెళ్లొచ్చని సూచించినట్లు తెలిపారు.

ప్రజాసమస్యలపై పట్టింపేది

- డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్



రుద్రంగిలో మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

రుద్రంగి(వేములవాడ): రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజాసమస్యలపై పట్టింపు కరువైందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ విమర్శించారు. రుద్రంగిలోని సమస్యలు పరిష్కరించడం లేదంటూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం ఒక్కరోజు నిరసన నిరాహార దీక్ష చేపట్టారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే సూరమ్మ ప్రాజెక్టు గుర్తుకొస్తుందని, తర్వాత పట్టించుకోవడం లేదన్నారు. రుద్రంగిలో రోడ్లను బాగుచేయడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, గ్రామాధ్యక్షుడు సామ మోహన్‌రెడ్డి, నాయకులు పల్లి గంగాధర్, ధార్న మల్లేశం, యాదయ్య, ఇప్ప మహేశ్, మనోజ్, ఎర్రం గంగనర్సయ్య, పరంధాము పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

- ఎల్లారెడ్డిపేట సీఐగా శశిధర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



సీఐ శశిధర్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట: ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తిస్థాయిలో సహకరించాలని సీఐ శశిధర్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట నూతన సీఐగా బదిలీపై వచ్చిన ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు. గ్రామాల్లో సమస్యలుంటే పోలీసులను ఆశ్రయించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే చట్టపరిధిలో పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలతో మమేకమై పని చేసినప్పుడే నేరాల సంఖ్య తగ్గుతుందన్నారు.

బాధ్యతలు తీసుకున్న ఎస్సైలు

కోనరావుపేట/తంగళ్లపల్లి/ముస్తాబాద్/చందుర్తి: కోనరావుపేట ఎస్సైగా డి.ఆంజనేయులు, తంగళ్లపల్లి ఎస్సైగా వి.వెంకటేశ్వరు, చందుర్తి ఎస్సైగా అశోక్, ముస్తాబాద్ ఎస్సైగా శేఖర్ సోమవారం ఆయా పోలీస్‌స్టేషన్లలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

కార్యదర్శుల పనితీరు పరిశీలన

కోనరావుపేట:మండలంలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పనితీరును జిల్లా అధికారులు సోమవారం పరిశీలించారు. నాగారం, మల్కపేట, నిజామాబాద్, మామిడిపల్లి, బావుసాయిపేట, వట్టిమల్ల, కమ్మరిపేట, గొల్లపల్లి(వట్టిమల్ల), భూక్యారెడ్డితండా, మరిమడ్ల, కొండాపూర్, నిమ్మపల్లి, శివంగాలపల్లి, కోనరావుపేట గ్రామాల్లో అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్, ఏఎస్పీ చంద్రయ్య, డీఎఫ్‌వో బాలమణి, డీపీవో రవీందర్ పర్యటించారు. ఆయా గ్రామాల్లోని శ్మశానవాటిక, పల్లెప్రకృతి వనాలు, అవెన్యూ ప్లాంటేషన్, గ్రామాల్లో శానిటేషన్ పనులను పరిశీలించి కార్యదర్శుల పనితీరును అంచనా వేశారు. ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో రాజు తదితరులు ఉన్నారు.

'ప్రజలకు రుణపడి ఉంటా'

ఎల్లారెడ్డిపేట: విధుల్లో సహకరించిన ప్రజలకు రుణపడి ఉంటానని బదిలీపై వెళ్లిన సీఐ మొగిలి పేర్కొన్నారు. సోమవారం మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం మరువలేనిదన్నారు. రెండున్నరేళ్లుగా ప్రశాంతంగా అందరి సహకారంతో ముందుకుపోయామన్నారు. సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

పవర్ కట్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతు పనుల నేపథ్యంలో మంగళవారం కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈఈ పృథ్వి సోమవారం తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మెయింటెనెన్స్ పనులు ఉన్నందున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. నారాయణపూర్, బండలింగంపల్లి గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఆర్డీవోను కలిసిన టీఎన్‌జీవోలు



ఆర్డీవోను సన్మానిస్తున్న అధ్యక్ష, కార్యదర్శులు

సిరిసిల్ల: సిరిసిల్ల రెవెన్యూ డివిజనల్ అధికారి ఆనంద్‌కుమార్‌ను తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు (టీఎన్‌జీవో) సోమవారం కలిసి సన్మానించారు. సిరిసిల్ల ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన ఆనంద్ కుమార్‌ను కలెక్టరేట్‌లో కలిసి శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు ఎల్సాని ప్రవీణ్‌కుమార్, ట్రెస్సా అధ్యక్షులు జయంత్‌కుమార్, టీఎన్‌జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల సుదర్శన్, కోశాధికారి మొహమ్మద్ రియాజ్, సహా అధ్యక్షులు మెట్ట శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నకిలీ గల్ఫ్ ఏజెంట్ అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై

గంభీరావుపేట: మండలానికి చెందిన యువకులను మలేషియా పంపిస్తానని చెప్పి మోసం చేసిన నకిలీ గల్ఫ్ ఏజెంట్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మహేశ్ తెలిపారు. గంభీరావుపేటకు చెందిన నకిలీ గల్ఫ్ ఏజెంట్ ఇరిగి నాగరాజు లక్ష్మీపూర్‌తండాకు చెందిన ముగ్గురిని, బరిగెలగూడెంకు చెందిన ముగ్గురిని మలేషియా పంపిస్తానని నమ్మబలికాడు. వారి నుంచి రూ.3.60లక్షలు వసూలు చేశాడు. యువకులను మలేషియా పంపించక పోగా.. నకిలీ వీసాలు ఇచ్చాడు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి నాగరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైన ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారు స్పెషల్ బ్రాంచ్ సీఐ 87126 56411లో సంప్రదించాలని సూచించారు.

కార్గిల్‌లేక్‌లో పడి వృద్ధురాలి మృతి

సిరిసిల్లక్రైం: మతిస్థిమితం లేని వృద్ధురాలు ప్రమాదవశాత్తు సిరిసిల్ల కార్గిల్‌లేక్‌లో పడి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌కు చెందిన జెల్ల మల్లవ్వ (86) నెల రోజుల క్రితం ఇంటిలో ప్రమాదవశాత్తు కిందపడి గతాన్ని మరిచిపోయింది. సోమవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటిలో వాళ్లు వారి పనుల్లో నిమగ్నమై ఉండగా మల్లవ్వ బయటకు వెళ్లింది. ఎంత వెదికినా ఆమె ఆచూకీ లభించలేదు. సీసీ కెమెరాల పుటేజీ ఆధారంగా వెతకగా కార్గిల్ లేక్‌లో విగత జీవిగా పడి ఉంది. కుమారుడు సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిరిసిల్ల టౌన్ సీఐ ఉపేందర్ తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని గేదె..

ముస్తాబాద్: ముస్తాబాద్, సిద్దిపేట ప్రధాన రహదారిపై బందనకల్ వద్ద సోమవారం ఆర్టీసీ బస్సు ఢీకొని రైతు ఆరుట్ల లక్ష్మారెడ్డికి చెందిన గేదె అక్కడికక్కడే మృతి చెందింది.

వరి పొలం ధ్వంసం చేశారని ఫిర్యాదు

కోనరావుపేట: నాటు వేసిన పొలాన్ని ధ్వంసం చేశారని మండలం కనగర్తి గ్రామానికి చెందిన గిరి మోహన్‌రెడ్డి సోమవారం ఫిర్యాదు చేశారు. కనగర్తి శివారులో 2.20 ఎకరాల్లో 30 ఏళ్లుగా సాగు కాస్తులో ఉండి వరి పొలం సాగు చేస్తుండగా వేములవాడకు చెందిన దర్ర గౌరవ్వ, దర్ర ఎల్లయ్య ధ్వంసం చేశారని ఫిర్యాదు చేశారు. వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సైని కోరారు.

గీతకార్మికునికి గాయాలు

బోయినపల్లి: మండలంలోని తడగొండకు చెందిన బత్తిని లస్మయ్యగౌడ్ కులవృత్తిలో భాగంగా సోమవారం ఉదయం కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ లస్మయ్యను తోటి కార్మికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ గీతకార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



సిరిసిల్లలో కేటీఆర్ బర్త్ డే ఆకారంలో విద్యార్థులు



తంగళ్లపల్లి: పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మానస



గంభీరావుపేట: చీరలు పంపిణీ చేస్తున్న రవీందర్‌రావు



ఎల్లారెడ్డిపేట: పదిరలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



ముస్తాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని 17వ వార్డు గాజుల మల్లయ్య ఫంక్షన్ హాల్ వద్ద స్కూల్ పిల్లలు హెచ్‌బీడీ కేటీఆర్ అనే ఇంగ్లిష్ అక్షరాల క్రమంలో నిలబడి శుభాకాంక్షలు తెలిపారు. వార్డు కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సిరిసిల్లటౌన్: స్థానిక వెంకంపేట పాఠశాలలో ఎస్సెస్సీలో 9.8 జీపీఏ సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు రజత పతకాలను అందించారు. పట్టణ రజక సంఘం అధ్యక్షుడు దండు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండల కేంద్రంలో ఎంపీపీ పడిగెల మానస, బీఆర్‌ఎస్ టౌన్ ప్రధాన కార్యదర్శి నులుగొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ నాయకుడు పడిగెల రాజు, సర్పంచ్ శివజ్యోతి, మదన్‌రెడ్డి పాల్గొన్నారు. బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు జక్కుల నాగరాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.

గంభీరావుపేట: మండలంలోని 38 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, జెడ్పీటీసీ విజయ, ఎంపీపీ వంగ కరుణ చెక్కులతో పాటు కల్యాణలక్ష్మీ కానుకగా చీరలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గోరింటాల సాయిబాబా ఆలయంలో పూజలు చేశారు.

ముస్తాబాద్: ముస్తాబాద్‌లోని శ్రీశివకేశవుల ఆలయాలలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. మద్దికుంటలో ఎంపీపీ శరత్‌రావు స్కూల్ పిల్లలకు ఉచిత ఆటోను సమకూర్చారు. ఆవునూర్‌లో రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు మల్లారెడ్డి మొక్కలు నాటారు. మోహినికుంటలో సర్పంచ్ కల్వకుంట్ల వనజ పేద వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ నర్సయ్య, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు రాజేందర్‌రెడ్డి, బాపురావు, సర్పంచులు సుమతి, విజయ, ఉపసర్పంచ్ వేముల రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట, పదిర, హరిదాస్‌నగర్‌లో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య పాల్గొన్నారు. పదిర పాఠశాలలో ఆయమ్మకు మాజీ సెస్ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి రూ.10 వేలు నగదును అందించారు. పదిరలో వందమంది వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ పిల్లి రేణుక, జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వేములవాడ: బైపాస్ రోడ్డులోని కార్యాలయంలో కేక్‌ను కట్ చేశారు. జెడ్పీ మాజీ చైర్మన్ తీగల రవీందర్‌గౌడ్, ఏఎంసీ చైర్మన్ మిర్యాల ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: అగ్రహారం హనుమాన్ దేవాలయం ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఎంపీపీ బూర వజ్రమ్మ, జెడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, వైఎస్ ఎంపీపీ రవిచందర్ రావు, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, కౌన్సిలర్ రాజిరెడ్డి, 12వ వార్డు బీఆర్‌ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బలరాం పాల్గొన్నారు. అలాగే వివిధ మండలాల్లో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.